

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 58 | మంగళవారం 9, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# ఆ అవినీతి సంగతి

# ఏంటో చెప్పండయ్యా?

-డిప్యూటీ సీఎం శాఖలో అవినీతిపై ఉదాసీనత ఎందుకు?

-మంగంపేట పంచాయతీ నిధుల గోల్మాల్ సంగతేంటి?

-విచారణ పూర్తయిన చర్యలు లేవెందుకు?


-దోపిడీకి మద్దతు ఇస్తున్నది ఎవరు?

- ఫిర్యాదుల అందాయి,, విచారణ జరిగింది,, మరి చర్యలు ఎక్కడ?

- అడ్డుకుంటుంది ఎవరు? ఆపుతుందెవరు?





ఏపీ బ్యూరో (ప్రజా సీమ); ఆ పంచాయతీలో నిధులు గోల్మాల్ చేసిన వారు ఎవరో చెప్పండయ్యా అంటూ మంగంపేట ప్రజలు వేడుకుంటున్నారు. సాక్షాత్తు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాఖలోనే జరిగిన అవినీతిపై విచారణ జరిగిన చర్యలు తీసుకోవడంలో ఉదాసీనత ప్రదర్శించడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన మంగంపేట గనులకు ప్రసిద్ధి చెందిన మంగంపేట పంచాయతీ అవినీతికి అంతే ప్రసిద్ధి చెందింది. గత కొంతకాలంగా మంగంపేట పంచాయతీలలో సర్పంచ్, ఉప సర్పంచ్ లు కలిసి అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ధనాన్ని ఎలా మాయ చేశారని విషయంపై స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టారు. 15 రోజుల్లో జిల్లా ఉన్నతాధికారికి నివేదికల అందిస్తామని, తప్పు జరిగి ఉంటే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఏప్రిల్ నెలలో జరిగిన విచారణలో విచారణ అధికారులు స్పష్టం చేశారు. అయితే 15 రోజులు పోయి ఒకటిన్నర నెల అవుతున్న నేటికీ అసలు విచారణలో వెలుగు చూసిన అంశాలు కానీ, తీసుకుంటున్న చర్యలు కానీ ఎక్కడ బహిర్గతం కావడం లేదు . మంగంపేట గ్రామపంచాయతీలో దాదాపు ఆరున్నర కోట్ల అభివృద్ధి పనులు జరిగినట్లు రికార్డుల్లో నమోదు చేసినట్లు సమాచారం. అయితే అందులో సగం కూడా పనులు పూర్తి కానట్లు, గతంలో జరిగిన పనులకే తిరిగి మళ్లీ పనులు చేసినట్లు నిధులను స్వాహా చేసినట్లు గ్రామస్తుల నుండి ఫిర్యాదులు రావడంతో విచారణ చేసిన అధికారులు తర్వాత అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు.అడ్డుకుంటుంది ఎవరు ఆపుతున్నది ఎవరు? మంగంపేట గ్రామపంచాయతీలో జరిగిన నిధుల గోల్మాల్ విషయంలో అధికారుల విచారణ పూర్తయిన నేటికీ దాని పైన చర్యలు లేని పరిస్థితుల్లో విచారణ పూర్తయిన తర్వాత చర్యలు తీసుకోకుండా అధికారులను ఎవరైనా అడ్డుకుంటున్నారా లేక అధికారులే నిర్లక్ష్యం



| | | | |
|---|---|---|---|
| | | Center-IV of Mangampeta GP | 1.60 |
| 89 | 2023-24 | Providing New SP set with all accessories at Street No.10 RO Plant back side of RR Center-I of Mangampeta GP | 2.00 |
| 90 | 2023-24 | Augmentation of PWS Scheme at Near APMDC School Back side of RR Center-IV of Mangampeta GP | 0.16 |
| 91 | 2023-24 | Extension of Pipeline from New Bore point to RO Plant street No.9 of RR Center-I of Mangampeta GP | 0.10 |
| 92 | 2023-24 | Extension of Pipeline from New Bore point to existing Pipeline at RR Center-IV of Mangampeta GP | |
| 93 | 2023-24 | Construction of drains including drain slabs from Vaccant Plot to Auditor Venkatasubbaiah plot at RR Center-III of Mangampeta GP | 2.00 |
| 94 | 2023-24 | Construction of drains including drain slabs from Water Plant front side to Back side at RR Center-III of Mangampeta GP | 2.00 |
| 95 | 2023-24 | Construction of drains including drain slabs from Galla Amar Plot to G.Ramana plot at RR Center-III of Mangampeta GP | 2.00 |
| 96 | 2023-24 | Construction of drains including drain slabs from Galla Ramana plot to A.Nagaraju plot at RR Center-III of Mangampeta GP | 2.00 |
| 97 | 2023-24 | Construction of drains including drain slabs from A.Nagaraju plot to Culvert point at RR Center-III of Mangampeta GP - (Reach-I) | 2.00 |
| 98 | 2023-24 | Construction of drains including drain slabs fromGalla Divya house to Galla Divya Compound wall at RR Center-III of Mangampeta GP | 2.00 |
| 99 | 2023-24 | Construction of drains including drain slabs from Galla Divya Compound wall to C Venkataiah Daughters plot at RR Center-III of Mangampeta GP | 2.00 |
| 100 | 2023-24 | Construction of drains including drain slabs from C Venkataiah Daughters plot to Chepichi Venkataiah house at RR Center-III of Mangampeta GP | 2.00 |

Page 5 of 8



| ...cial ...r | Type of works | Est Cost in Lakhs | Mbook |
|---|---|---|---|
| -24 | Construction of drains including drain slabs from Chepichi Venkataiah house to Vaccant plot at RR Center-III of Mangampeta GP (Reach-I) | 2.00 | 79/A/C PNo.4 |
| 3-24 | Construction of drains including drain slabs from Chepichi Venkataiah house to Vaccant plot at RR Center-III of Mangampeta GP (Reach-II) | 2.00 | 79/A/C PNo.4 |
| 3-24 | Providing New SP set with all accessories at Sreeramula Temple of Agraharam RR-II center of Mangampeta GP | 1.50 | 154/A |
| 3-24 | Restoration of defunct for PWS Scheme at Gangamma Temple of Agraharam village of Mangampeta GP | 0.25 | 154/A |
| 3-24 | Restoration of defunct for PWS Scheme at Ayyapureddipalli village of Mangampeta GP | 0.25 | 154/A |
| 3-24 | Restoration of defunct for PWS Scheme at B.Kammapalli route of Agraharam village of Mangampeta GP | 0.25 | 154/A |
| 3-24 | Restoration of defunct for PWS Scheme at Harijanawada of Mangampeta GP | 0.25 | 154/A |

వహిస్తున్నారని అనుమానాలు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే సర్పంచ్ కంటే ఉపసర్పంచ్ ఆధ్వర్యంలోనే అభివృద్ధి పనులు భారీగా జరిగినట్లు, ఆయన అకౌంట్ కే అధికంగా నిధులు మన్నించినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. అయితే ప్రస్తుతం సర్పంచ్ పదవి పూర్తవడం, ప్రత్యేక అధికారుల పాలన రావడంతో వేగంగా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మరి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అర్థం కాని పరిస్థితి లా తయారైందని పలు విమర్శలు వస్తున్నాయి. సాక్షాత్తు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న శాఖలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని సాక్షాతారాలతో సహా ఇచ్చినా నేటికీ వాటిపై చర్యలు లేకపోవడం చూస్తుంటే తెర వెనుక బలమైన వ్యక్తులు అడ్డుకుంటున్నారా అనే అనుమానాలు లేకపోలేదు. మరి చూడాలి ఇప్పటికైనా అధికారులు నిధుల గోల్మాల్ పై వేగంగా స్పందించి చర్యలు తీసుకుంటారో లేక నిధుల గోల్మాల్ వెనక ఉన్న బడా నేతల ప్రమేయానికి లొంగిపోతారో చూడాలి.

# గుడివాడ మండల ఇన్చార్జ్ సర్వేయర్ గా జి.అనురూప్



(ప్రజా సీమ) జూన్ 8,గుడివాడ : కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ ఉత్తర్వుల మేరకు డిస్టిక్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఆఫీసర్ ఆదేశాల మేరకు రామనపూడి విలేజ్ సర్వేయర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న జి. అనురూప్ కు అదనపు బాధ్యతగా గుడివాడ మండల ఇంచార్జ్ సర్వేయర్ నియమిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గుడివాడ ఎమ్మార్వో బి ఆర్ కే ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి బాధ్యతను స్వీకరించారు. ఈ సమావేశంలో గ్రామ సర్వేలందరూ పాల్గొనగా నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన బి ఆర్ కే ప్రసాద్ కు రెవిన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# యువత ప్రతిభను వెలికితీసేందుకే గుడివాడ టాలెంట్ క్లబ్ -హేమంత్ కుమార్ అల్లూరి




(ప్రజా సీమ)గుడివాడ, జూన్ 8 : గుడివాడ యువతలోని ప్రతిభను గుర్తించి, వివిధ రంగాల్లో వారికి అవకాశాలు కల్పించేందుకు గుడివాడ టాలెంట్ క్లబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు యువ న్యాయవాది, సామాజిక కార్యకర్త హేమంత్ కుమార్ అల్లూరి తెలిపారు. స్థానిక ఆరణాస్ కేఫ్‌లో నిర్వహించిన గుడివాడ టాలెంట్ క్లబ్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో వారికి గుర్తింపు తీసుకురావడమే క్లబ్ లక్ష్యమని చెప్పారు. ప్రతిభావంతులైన యువతకు అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, సహకారం అందించేందుకు క్లబ్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. హలో గుడివాడ సోషల్ మీడియా పేజ్, మనమ్ ఫౌండేషన్, స్ట్రీట్స్ ఆఫ్ గుడివాడ సంయుక్తంగా, ప్యూర్ సిప్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఆరణా స్పోర్ట్స్ అకాడమీ, వీవీఆర్ రైస్, డా. కర్నం యశ్వంత్, ఆర్.ఆర్. ఇంటీరియర్స్, కె.ఎస్. ఫోటోగ్రఫీ, కె.ఎస్.ఆర్. క్రికెట్ టర్ఫ్ సంస్థలు కార్యక్రమానికి స్పాన్సర్లుగా వ్యవహరించాయి. కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు ఆశా బొర్రా, హేమంత్, కార్తీక్, ప్రసాద్, సౌజన్య, సునీత, వినన్య తదితరులు పాల్గొన్నారు. గుడివాడలో ప్రతిభావంతులైన యువతకు ఈ క్లబ్ ఉపయోగకరమైన వేదికగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# ఈనెల 10వ తేదీన గుడివాడలో యోగాంధ్ర కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి




(ప్రజా సీమ)మచిలీపట్నం జూన్ 8: ఈనెల 10వ తేదీన గుడివాడలో యోగాంధ్ర కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ అధికారులను ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ యోగాంధ్ర కార్యక్రమాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన గుడివాడలో లారీ, ఆటో డ్రైవర్ల సంఘాల ప్రతినిధులతో ఎన్టీఆర్ స్టేడియంలో పెద్ద ఎత్తున ఇతివృత్తం ఆధారిత ( థీమాటిక్)యోగ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఇందుకోసం వారితో ముందుగానే మాట్లాడాలన్నారు. ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములు చేయాలన్నారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. యోగాలో పాల్గొనే వారికి మంచినీరు, రాగిజావ అందుబాటులో ఉంచాలన్నారు. గుడివాడ ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు పనులు సజావుగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో యోగా శిక్షణకు స్థలాలు ఎంపిక చేసి, ట్రైనర్లను గుర్తించి వారికి మాస్టర్ ట్రైనర్ల ద్వారా యోగా శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. అన్ని గ్రామాల్లో సోమ మంగళవారాల్లో యోగా క్విజ్ వ్యాసరచన నినాదాలు వంటి పోటీలను నిర్వహించాలన్నారు. ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో యోగా పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ మనోహర్, పలువురు తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆయుష్ శాఖ వైద్యులు తదితర అధికారులు పాల్గొన్నారు

# నిర్వాసితులకు ఇళ్ల పట్టాల పంపిణీ




(ప్రజా సీమ) జూన్ 8(పెనమలూరు):అభివృద్ధి సంక్షేమం రెండు ప్రభుత్వ లక్ష్యాలే అని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారని నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రావెళ్ళ వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పెనమలూరు నియోజకవర్గం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే, అభివృద్ధి పనుల పట్ల ప్రభావితమయ్యే నిర్వాసిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో అండగా ఉంటామని ఎం.ఎల్.ఏ స్పష్టం చేశారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోసాల సెంటర్ నుంచి వణుకూరు వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ, అభివృద్ధి పనుల నేపథ్యంలో ఇల్లు కోల్పోయిన సుమారు 30 మందిని నిర్వాసితులకు ఎమ్మెల్యే ప్రసాద్ ఇళ్ల పట్టాలను అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతున్నావు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు వేగవంతంగా అమలవుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గం లోని అనేక ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీలు నిర్లక్ష్యానికి గురయ్యాయని చిన్నపాటి వర్షానికి రహదారులు చెరువులను తలపించే పరిస్థితి నెలకొనేదని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే సుమారు 250 కోట్ల వ్యయంతో ప్రధాన రహదారులు అంతర్గత రహదారులు ఆధునిక డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. గ్రామాలను పట్టణాలకు ఏమాత్రం తీసుకొని విధంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అభివృద్ధి పనుల్లో భాగంగా ట్రాఫిక్ సమస్యలను తగ్గించటం డ్రైనేజీ నీటిపారుదల సక్రమంగా జరిగేలా చేయడం కోసం కొన్నిచోట్ల అనివార్య పరిస్థితుల్లో నిర్మాణాలను తొలగించాల్సి వస్తుందని చెప్పారు. అయితే ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసేలా ప్రత్యామ్నాన్య స్థలాలు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నామని స్పష్టంచేశారు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం నిర్వాసితుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అపోహలు సృష్టి సృష్టి తున్నాయని ఆరోపించిన ఎమ్మెల్యే ప్రజలు అలాంటి ప్రచారాలను నమ్మవద్దని కోరారు. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటామని నిర్వాసిత కుటుంబాల సంక్షేమ విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందని ప్రజలు సహకారంతో పెనమలూరు నియోజకవర్గం రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు రెవెన్యూ శాఖ అధికారులు నిర్వాసిత కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అనుమోలు జగన్మోహన్రావు కోయ ఆనంద ప్రసాద్ దేవినేని రాజా తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా అమలు

## --జిల్లా కలెక్టర్






(ప్రజా సీమ)మచిలీపట్నం: జూన్ 08 : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో ఎదురవుతున్న ప్రాయోగిక సమస్యలు, విచారణ నోటీసుల జారీ విధానం, విదేశాల్లో ఉన్న ఓటర్ల ప్రతినిధుల హాజరు, స్పెల్లింగ్ లోపాల వల్ల తలెత్తుతున్న క్రమరాహిత్యాల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ భారత ఎన్నికల సంఘం సభ్యుల నుంచి స్పష్టత కోరారు. సోమవారం భారత ఎన్నికల సంఘం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం అమలు, బీఎల్ఓలు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు నిర్వహించాల్సిన బాధ్యతలు, పోర్టల్‌లో అందుబాటులో ఉన్న విధానాలపై భారత ఎన్నికల సంఘం సభ్యులు వివిధ రాష్ట్రాల ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పలు కీలక సందేహాలను ప్రస్తావించి ఎన్నికల సంఘం సభ్యుల నుంచి వివరణలు పొందారు. విచారణ (హియరింగ్) నోటీసులను ఏఈఆర్వోలు కూడా జారీ చేయవచ్చా అనే జిల్లా కలెక్టర్ సందేహానికి ఎన్నికల సంఘం సభ్యులు స్పందిస్తూ, నోటీసుల జారీకి ఈఆర్వోలతో పాటు ఏఈఆర్వోలకు కూడా అధికారం కల్పించినట్లు తెలిపారు. అయితే తుది విచారణ మాత్రం ఈఆర్వో కార్యాలయంలో ఈఆర్వో ద్వారానే నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. విదేశాల్లో లేదా ఇతర ప్రాంతాల్లో ఉండి విచారణకు హాజరు కాలేని ఓటర్ల తరపున అధీకృత ప్రతినిధులు హాజరయ్యే అవకాశంపై కలెక్టర్ ప్రశ్నించగా, ఓటరు సమర్పించిన పత్రాలు, ప్రతినిధి సమర్పించిన ధ్రువీకరణ పత్రాలు సరిపోలినట్లయితే అటువంటి హాజరును పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని ఎన్నికల సంఘం సభ్యులు వివరించారు. అలాగే, గత ఓటరు జాబితా సవరణల సమయంలో నమోదైన స్పెల్లింగ్ పొరపాట్ల కారణంగా వేల సంఖ్యలో క్రమరాహిత్యాలు గుర్తింపబడుతున్నాయని దృష్టికి తీసుకువచ్చారు. కేవలం స్పెల్లింగ్ లోపాల కారణంగా తలెత్తిన క్రమరాహిత్యాలకు నోటీసులు జారీ చేయకుండా, బీఎల్ఓ లేదా ఈఆర్వో స్థాయిలో ధృవీకరించి పరిష్కరించే అవకాశం కల్పిస్తే ఎన్నికల సిబ్బందిపై పనిభారం గణనీయంగా తగ్గుతుందని సూచించారు. దీనిపై స్పందించిన ఎన్నికల సంఘం సభ్యులు, ఓటరు సమర్పించిన సహాయక పత్రాల ఆధారంగానే వివరాల ధృవీకరణ సాధ్యమవుతుందని, విచారణ ప్రక్రియలోనే ఫారమ్‌లోని వివరాలు, ఆధార పత్రాల్లోని వివరాల మధ్య సరిపోలికను నిర్ధారించవచ్చని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో ఇంచార్జ్ డిఆర్ఓ విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, బందరు ఆర్డీవో కే సాంబశివరావు, సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ కుముదిని సింగ్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కృత్రిమ పాదాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

# తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ (చిన్నబాబు)



జగ్గయ్యపేట: జూన్ 8(ప్రజా సీమ): జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కు కళావేదికలో స్వయంశక్తి విభిన్నప్రతిభావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ సహకారంతో నిర్వహించిన కృత్రిమ పాదాల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ (చిన్నబాబు) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 52 మంది దివ్యాంగులకు కృత్రిమ పాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విభిన్నప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ చైర్మన్ గడిపూడి నారాయణ స్వామి ముఖ్య అతిథిగా హాజరై, దివ్యాంగుల సంక్షేమానికి నిరంతరం సేవలందిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులను అభినందించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ఇప్పటి వరకు బ్యాటరీ సైకిళ్లు, వీల్‌చైర్లు, మూడు చక్రాల వాహనాలుతదితర సహాయక పరికరాలను అందిస్తూ విశేష సేవలందిస్తు న్న వడ్డెపూడి ఉమామహేశ్వరరావు దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించారు. ఈ సందర్భంగా వడ్డెపూడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, జగ్గయ్యపేట నియోజకవర్గం లో మా దివ్యాంగులకు అన్ని విధాలుగా ఆదుకుంటూ, ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ ,ఎంతో సహకరిస్తున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు చైర్మన్ గడిపూడి నారాయణ స్వామి దివ్యాంగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతి దివ్యాంగుడి అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. శ్రీరాం ధనుంజయ (చిన్నబాబు) మాట్లాడు తూ సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం మరియు స్వచ్ఛంద యం కలిసి పనిచేయడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర రోటరీ క్లబ్ సభ్యులు రంగారావు, సంబశివరావు, దివ్యాంగుల సంఘ ప్రతినిధులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి టిడి జనార్ధన్ సేవలు వెలకట్టలేనివి

## - టిడిపి యువ నాయకులు నాగూర్ వలి ప్రశంసలు



మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు,ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ పార్టీకి మూలస్తంభంగా ఉన్నారని అన్నమయ్య జిల్లా కేంద్రం,మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి యువనేత,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై మంగళగిరిలో నిర్వహించిన సమావేశానికి తాను హాజరయ్యానని,అందులో భాగంగా సీనియర్ నాయకులు టిడి జనార్ధన్ ని కలవడం జరిగిందన్నారు.జనార్ధన్ తెలుగుదేశం పార్టీకి దశాబ్దాలుగా విశేష సేవలందిస్తున్నారన్నారు.ఆయన అనుభవాన్ని పార్టీ బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కగా వినియోగిస్తున్నారన్నారు.ఆయన సమర్థవంతమైన పనితీరు,నిబద్ధతతో జాతీయస్థాయి ఉపాధ్యక్షులుగా ఎదగడం పార్టీలోని యువతకు ఆదర్శమని కొనియాడారు.కృష్ణాజిల్లా నుండి ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తున్నారని ప్రశంసించారు.ఆయన సూచనలు,సలహాలు తన రాజకీయ ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.అటువంటి నాయకుల సేవలు పార్టీకి మరింత అవసరమని,సీనియర్లు,జూనియర్ల కలయికతో తెలుగుదేశం పార్టీ జాతీయస్థాయిలో ఒక బలమైన శక్తిగా ఎదుగుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.ఇటువంటి క్రమశిక్షణ కలిగిన పార్టీలో తాను పనిచేస్తుండడం గర్వంగా భావిస్తున్నానని నాగూర్ వలి వెల్లడించారు.

# గిరిజనులకుప్రభుత్వభూములు పంచాలి

## -లేకపోతేఉద్యమాలకు సిద్ధంవ్యవసాయ కార్మిక సంఘం హెచ్చరిక

పుల్లంపేట ప్రజా సీమ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం కరివేపాకు రాసపల్లి ఎస్టీ గ్రామ ప్రజలతో కలిసి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్యను గ్రామ కమిటీ కార్యదర్శిగా, వెంకటరమణను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం పుల్లంపేట మండల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం. జయరామయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎం. శాంతయ్య మాట్లాడుతూ, రైల్వే కోడూరు నియోజకవర్గంలోని గిరిజనుల జీవితాల్లో ఇప్పటికీ ఎలాంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్టీ గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వాలు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గిరిజన కుటుంబాలు ఇప్పటికీ మామిడి తోటలు, ఇటుక బట్టీల వద్ద కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాయని, వారి పిల్లల విద్య, భవిష్యత్తుపై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపడం లేదని పేర్కొన్నారు. రోజువారీ కూలీ పనులే వారికి జీవనాధారంగా మారాయని తెలిపారు.ఎస్టీ గ్రామాల్లో నివసిస్తున్న ప్రతి అర్హ కుటుంబానికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాసపల్లి గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 585లో



గిరిజనుల కోసం దాదాపు పదేళ్ల క్రితమే సబ్‌డివిజన్ చేసిన భూమిని ఇప్పటి వరకు పంపిణీ చేయకపోవడం విచారకరమని పేర్కొన్నారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అర్హులైన పేద గిరిజన కుటుంబాలను గుర్తించి భూములను పంపిణీ చేయాలని, లేనిపక్షంలో పేదలను సమీకరించి పుల్లంపేట మండలంలో భారీ ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నిరంతరం పెంచుతూ ప్రజలపై భారాన్ని మోపుతున్నాయని విమర్శించారు. ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ధర్నాలు, రాస్తారోకో కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లికా వెంకటరమణ, వోడీ సుబ్బరాయుడు, కృష్ణవేణి, కళ్యాణి, లక్ష్మయ్య, శ్రావణి తదితరులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పని ఒత్తిడే ప్రాణాలు తీస్తోంది..

## నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ సిబ్బంది ఆందోళన



పుల్లంపేట ప్రజా సీమ న్యూస్ : రెవెన్యూ శాఖలో పెరుగుతున్న పని భారం, అధికారుల వేధింపుల కారణంగా ఉద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆరోపిస్తూ పుల్లంపేట మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోలు, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు (వీఆర్ఏలు) నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీఆర్ఓ సంఘం అధ్యక్షులు నరసింహ నాయకత్వం వహించి ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో రెవెన్యూ విలేజ్ సెక్రటరీగా పనిచేస్తున్న మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగుల్లో ఆందోళనకు గురిచేసిందని వారు తెలిపారు. పత్రికల్లో సంఘ నాయకుల దగ్గర నుంచి వచ్చిన సమాచారం మేర వచ్చిన కథనాల ప్రకారం, అధిక పని భారం, నిరంతర ఒత్తిడి, ఉన్నతాధికారుల వేధింపులే ఈ విషాద ఘటనకు కారణమని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బందిపై రోజురోజుకు పనిభారం పెరుగుతోందని, విధులు నిర్వర్తించే సమయంలో ఎప్పుడూ ఒత్తిడి, భయాందోళనలు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగులు ప్రశాంతంగా పనిచేసే పరిస్థితులు లేకపోవడంతో మానసిక ఆందోళనలకుగురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహమ్మద్ హుస్సేన్ మృతికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, ఆయన కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగులపై బిఎల్ఓ డ్యూటీ సెన్సెస్ రెవెన్యూ సమస్యలు అవి కాకుండా గ్రామ సచివాలయ సర్వేలు ఇలా రకరకాల ఉన్న అదనపు పనిభారాన్ని తగ్గించి, ఉద్యోగ భద్రతతో కూడిన వాతావరణాన్ని కల్పించాలని కోరారు.నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వీఆర్వోలు, శ్రీనివాసులు .ధనమ్మ. రాఘవ . గంగాధర్. సుబ్బరాయుడు వీఆర్ఏలు, శ్రీను కల్పనా నరసింహులు. సుబ్రహ్మణ్యం .రమేష్. శివయ్య సుబ్బరాయుడు రామచంద్ర రామ్ ప్రసాద్ .రెవెన్యూ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ అక్రమాలపై విచారణ జరపాలి

## - ఆయనను విధుల నుండి తొలగించాలి

## - జిల్లా కలెక్టరుకి వైకాపా విద్యార్థి విభాగం వినతి






మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా విద్యాశాఖ పరిధిలోని ఓపెన్ స్కూల్ సొసైటీలో గత కొంతకాలంగా జరుగుతున్న తీవ్రమైన అవినీతి,అక్రమాలు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాస రాజు చట్టవిరుద్ధ ప్రవర్తనపై విచారణ జరిపి తగుచర్యలు తీసుకోవాలని సోమవారం పీజిఆర్ఎస్ నందు జిల్లా కలెక్టరుకి వైఎస్సార్ విద్యార్థి విభాగం (వైఎస్సార్ఎస్.యు) నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి హేమంత్ కుమార్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఒక ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ డిప్యుటేషన్ కాలపరిమితి కేవలం మూడు సంవత్సరాలు మాత్రమేనని, శ్రీనివాస రాజు కాలపరిమితి ఎప్పుడో ముగిసిపోయినప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి డెప్యుటేషన్ పేరుతో ఇంకా అదే పదవిలో అక్రమంగా కొనసాగుతున్నారన్నారు.ఓపెన్ టెన్త్,ఇంటర్ కేంద్రాల కేటాయింపుల్లోనూ అమాయక విద్యార్థుల నుంచి ఒక్కొక్కరి దగ్గర రూ.3 నుండి రూ.5 వేల వరకు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయన్నారు.కనీసం పీసీపీ క్లాసులకు హాజరుకాని అభ్యర్థుల నుంచి పెద్దఎత్తున వసూలు చేసి వారు క్లాసులకు హాజరైనట్లు రికార్డుల్లో నకిలీ హాజరు నమోదు చేస్తున్నారని ఆరోపించారు.ఓపెన్ స్కూల్ విధానంలో కీలకమైన 20 శాతం అంతర్గత మార్కులు (ట్యూటర్ మార్క్డ్ అసైన్‌మెంట్లు) ఇచ్చే ప్రక్రియను ఒక పెద్దవ్యాపారంగా మార్చారని,విద్యార్థుల నుండి ఖాళీ పేపర్లు సేకరించి,లంచాల డబ్బులు తీసుకుని ఆన్‌లైన్ పోర్టల్‌లో పూర్తి మార్కులు వేస్తూ అర్హులైన విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.అదేవిధంగా ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వ అధికార హోదాలో ఉంటూ శ్రీనివాస రాజు వైఎస్సార్ కడప జిల్లాలోని హరిత హోటల్ నందు జరిగిన ఒక పూర్తి స్థాయి రాజకీయ సమావేశానికి హాజరయ్యారని,ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళిని పూర్తిగా ఉల్లంఘించి,ఒక రాజకీయ పార్టీ కార్యకర్తలా వ్యవహరించడమే కాకుండా,పత్రికా సమావేశం ఏర్పాటు చేయాలంటే పైఅధికారుల అనుమతి కావాలన్నా కనీస నిబంధనలు సైతం పక్కనపెట్టి,ఏకపక్షంగా సర్వీస్ నిబంధనలకు వ్యతిరేకంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ప్రభుత్వ జీతం తీసుకుంటూ పరిధి మరిచి రాజకీయాలు చేస్తూ,ఓపెన్ స్కూల్ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కోఆర్డినేటర్ శ్రీనివాస రాజును వెంటనే విధులనుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయన హయాంలో జరిగిన ఆర్థిక,విద్యా అక్రమాలపై కలెక్టర్ పర్యవేక్షణలో ఒక ప్రత్యేక విచారణ కమిటీని వేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలని విజ్ఞప్తి చేశారు.ఓపెన్ స్కూల్ విధానాన్ని భ్రష్టుపట్టిస్తున్న సదరు అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని విధుల నుంచి తొలగించాలని,లేనియెడల వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు నరేష్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ పవన్ రాయల్,ఖాదర్ వలి,విశ్వ,తేజ,ఉదయ్,మహేష్,ఆజాద్ ఖాన్,లోకేష్,చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్పేషియల్ కంప్యూటింగ్ భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి పునాది

## - మిట్స్ యూనివర్సిటీలో అతిథి ఉపన్యాసం - హాజరైన ఏంజెల్ ఇన్వెస్టర్ డాక్టర్ మల్లేశం దాసరి





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని ఇంటర్నేషనల్ రిలేషన్స్ సెల్ ఆధ్వర్యంలో వాస్తవ ప్రపంచంతో అనుసంధానమైన డిజిటల్ సాంకేతికతలు మరియు వాటి భవిష్యత్తు (స్పటిల్ కంప్యూటింగ్ అండ్ ది ఫ్యూచర్ ఆఫ్ స్పటిల్ ఇంటలిజెన్స్) అనే అంశంపై సోమవారం అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికాలోని బోస్టన్ నగరంలో ఉన్న నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీకి చెందిన స్పేషియల్ ఇంటెలిజెన్స్ రీసెర్చ్ గ్రూప్ డైరెక్టర్,అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఏంజెల్ ఇన్వెస్టర్ డాక్టర్ మల్లేశం దాసరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఎ.ఆర్),వర్చువల్ రియాలిటీ (వి.ఆర్),స్పేషియల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,రియల్ టైమ్ 3డి కమ్యూనికేషన్ వంటి సాంకేతికతలు భవిష్యత్ ప్రపంచాన్ని రూపుదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.భౌతిక ప్రపంచం మరియు డిజిటల్ ప్రపంచం మధ్య వారధిగా పనిచేసే స్పేషియల్ కంప్యూటింగ్ సాంకేతికతల ప్రాముఖ్యతను వివరించారు.విద్య,ఆరోగ్య సంరక్షణ,గేమింగ్,ఇంజినీరింగ్,రియల్ ఎస్టేట్ మరియు వినోద రంగాల్లో ఎ.ఆర్,వి.ఆర్ సాంకేతికతల వినియోగం వేగంగా పెరుగుతోందని,వీటి ద్వారా వినూత్న అభ్యాస విధానాలు,మెరుగైన అనుభవాలు మరియు సమర్థవంతమైన సేవలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా స్మార్ట్ వేరబుల్స్,సెన్సింగ్ టెక్నాలజీలు,డేటా కంప్రెషన్,డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్,రియల్ టైమ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో జరుగుతున్న ఆధునిక పరిశోధనల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా తాను అభివృద్ధి చేస్తున్న స్మార్ట్ గ్లాసెస్ సాంకేతికతకు సంబంధించిన పరిశోధనలను ప్రదర్శించగా,అవి అధ్యాపకులు మరియు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.స్పేషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థల నిర్మాణంలో ఉన్న అవకాశాలు,సవాళ్లు మరియు భవిష్యత్ పరిశోధనా దిశలపై సమగ్రంగా వివరించిన డాక్టర్ మల్లేశం దాసరి,ఈ రంగాల అంతర్-విభాగ స్వభావం కారణంగా ఎ.ఆర్,వి.ఆర్ మరియు స్పేషియల్ కంప్యూటింగ్ నైపుణ్యాలు భవిష్యత్తులో విద్యార్థులకు విస్తృతమైన ఉపాధి అవకాశాలను అందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,అడ్వైజర్ (ఆర్ అండ్ డి) డాక్టర్ తులసీరామ్ నాయుడు,అసోసియేట్ డైరెక్టర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ యూ.విజయలక్ష్మి,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జలవనరుల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్‌కు బహుజన యువసేన వినతి



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి పట్టణ పరిధిలోని చారిత్రాత్మక చెరువులు,వంకలు,కాలువల అక్రమ ఆక్రమణలను అరికట్టి,జలవనరులను కాపాడాలని కోరుతూ బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ నేతృత్వంలో సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ మదనపల్లి పరిసర ప్రాంతాల్లోని నక్కలకుంట,సామిచెరువు, వినాయక వంక,బాహుదా కాలువ వంటి ప్రధాన జలవనరులు స్వార్థపరుల చేతుల్లో అక్రమ కబ్జాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నీటి వనరులను మట్టితో పూడ్చివేసి శాశ్వత కట్టడాలు నిర్మిస్తున్నా స్థానిక మున్సిపల్,రెవెన్యూ,నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.తక్షణమే ప్రత్యేక కమిటీని నియమించి ఆక్రమణకు గురైన జలవనరుల సరిహద్దులను రీ-సర్వే చేయించాలని,అక్రమ కట్టడాలను కూల్చివేసి,కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి,కబ్జాలకు పరోక్షంగా సహకరిస్తూ,ఫిర్యాదులపై స్పందించని బాధ్యతారాహిత్య అధికారులపై శాఖాపరమైన విచారణ జరపాలన్నారు.జలవనరుల విధ్వంసం వల్ల భవిష్యత్తులో మదనపల్లి పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడటమే కాకుండా వర్షాలకు కృత్రిమ వరదలు ముంచెత్తి ప్రజల ప్రాణాలకు,ఆస్తులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని కలెక్టర్‌కు వివరించారు.స్పందించిన కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ విషయంపై తక్షణమే విచారణ జరిపించి,చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రాజంపేటలో ఘనంగా రామోజీరావు వర్ధంతి వేడుకలు



రాజంపేట, (ప్రజా సీమ):రామోజీ గ్రూపు సంస్థల అధినేత డాక్టర్ చెరుకూరి రామోజీరావు ద్వితీయ వర్ధంతి వేడుకలను రాజంపేట ఆర్ అండ్ బి బంగళాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈనాడు గ్రూపు సంస్థలు, దినపత్రికలలో గతంలో పనిచేసిన, ప్రస్తుతం పని చేస్తున్న పాత్రికేయులు, ఉద్యోగులందరూ హాజరై రామోజీరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం పాత్రికేయ రంగానికి రామోజీరావు చేసిన సేవలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ పాత్రికేయులు, నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాలికల జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, మలిశెట్టి సుబ్బనరసింహులు, గుండ్రాతి విజయకుమార్, కోలా శివయ్య, కోలా నరసింహులు, ఈటీవీ నాగేంద్ర, వీరాచారి, ప్రభాకర్ నాయుడు, ఈశ్వర్ రెడ్డి, చల్లా సుధాకర్, కొత్తపల్లి గణేష్, ఏడివీటి నగేష్ కుమార్, కూరాకు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే పాత్రికేయ రంగంలో విలువలకు ప్రాధాన్యతనిచ్చి, వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించిన రామోజీరావు పత్రికారంగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. గతంలో పనిచేసిన ప్రస్తుతం పనిచేస్తున్న పాత్రికేయులు ఉద్యోగులందరినీ గత రెండేళ్లుగా ఒకచోట చేర్చి రామోజీరావుకు నివాళులర్పించడంలో ప్రధాన పాత్ర పోషించిన పూర్వపు ఈనాడు పాత్రికేయులు కొత్తపల్లి గణేష్ బాబును అందరూ అభినందించారు.

# ఏపీఎండిసి అభివృద్ధి కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన స్థానిక మిల్లర్లను ఆదుకోవాలి.

## -మంగంపేటలోని విలువైన ఖనిజ సంపద స్థానిక అభివృద్ధికి దోహదపడాలి.

## - వైయస్సార్సీపి టి యు సి నాయకులు సింగమాల సతీష్ రెడ్డి.



రైల్వే కోడూరు (ప్రజా సీమ ): రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట పంచాయతీ గ్రామ పరిధిలోని ఏపీఎండీసీ అభివృద్ధి మరియు విస్తరణ కోసం స్థానికంగా నివాసముంటూ, ఇళ్ళను భూములను కోల్పోయిన స్థానికులను మిల్లులు ఏర్పాటు చేసుకోమని, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీఓ నెం. 296 ద్వారా స్థానిక గ్రామానికి చెందిన మిల్లర్లకు 60-40 విధానంలో, 40 శాతం ముగ్గురాయి స్థానిక మిల్లర్లకు సరఫరా చేసే అవకాశాన్ని కల్పించారని వైయస్సార్సీపీ టీయూసీ నాయకులు సింగమాల సతీష్ రెడ్డి తెలిపారు. ఈ విధానం వలన ఏపీఎండిసి యాజమాన్యానికి కూడా ఆదాయం సమకూరిందని తద్వారా మిల్లర్లు అందులో పనిచేసే ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరిగాయని స్వలాభాల కోసం కాకుండా కేవలం ఏపీఎండీసీ అభివృద్ధి కోసం నివాసాలను, భూములను కోల్పోయిన స్థానిక ప్రజల జీవనోపాధిని కాపాడాలనే ఉద్దేశంతో ఆ విధానాన్ని అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. ఆ విధానం వల్ల స్థానికంగా మిల్లులు నడిచి బెరైట్ పౌడర్ ఉత్పత్తి, ఎగుమతులు పెరిగి వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించాయని గుర్తు చేశారు. గత జీఓ 296 విధానాన్ని పునరుద్ధరించి స్థానిక మిల్లర్లకు 40 శాతం ముగ్గురాయి సరఫరా చేసే అవకాశం కల్పించాలని ఆయన ఏపీఎండీసీ యాజమాన్యాన్ని కోరారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో మిల్లర్లకు పలు రాయితీలు అందించి నష్టాల నుంచి గట్టెక్కించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత బల్క్ టెండర్ల ద్వారా 100 శాతం ముగ్గురాయిని విదేశాలకు ఎగుమతి చేస్తుండటంతో, ముగ్గురాయి అందక, మిల్లులు ఆడక మిల్లర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సతీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం కొనసాగితే స్థానికంగా నడుస్తున్న పౌడర్ మిల్లుల మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని, ఇప్పటికే ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయారని అన్నారు. అందువల్ల ఏ గ్రేడ్, బీ గ్రేడ్ అనే తేడా లేకుండా మిల్లర్లు కోరిన మేరకు ముగ్గురాయిని సరఫరా చేయాలన్నారు అలాగే స్థానికంగా తయారయ్యే బెరైట్ పౌడర్‌ను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేసుకునే అవకాశాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా ఏపీఎండీసీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కూడా శాశ్వత ఉద్యోగులకు లభించే సంక్షేమ ప్రయోజనాలను అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏపీఎండీసీ ఏర్పాటుకు తమ భూములు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు చెందిన పలువురు ప్రస్తుతం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, వైద్య సదుపాయాలు, ఇతర సంక్షేమ పథకాలు కల్పించాలని కోరారు. మిల్లర్ల సమస్యలు, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా ఏపీఎండీసీ యాజమాన్యాన్ని సింగమాల సతీష్ రెడ్డి కోరారు .

# డీఎస్సీలో జరిగిన అవినీతిపై సిబిఐ చేత విచారణ జరపాలి

## - అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలి

## - వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు టీజెఆర్ సుధాకర్ బాబు డిమాండ్



మదనపల్లె (ప్రజా సీమ) : కూటమి ప్రభుత్వం - 2025లో నిర్వహించిన డీఎస్సీ ఫలితాలలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ జరపాలని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు టీజెఆర్ సుధాకర్ బాబు పేర్కొన్నారు. వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై. యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు సూచనలు మేరకు డీఎస్సీ-2025లో జరిగిన అవకతవకలుపై సిబిఐ విచారణ జరపాలని సోమవారం మదనపల్లి కలెక్టరేట్ నందు నిరసన తెలిపి వైకాపా ఎస్సీ విభాగం నాయకులతో కలిసి కలెక్టరుకి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నేరుగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ డీఎస్సీ ఉద్యోగాల ఎంపికలో అవినీతి జరిగిందని స్పష్టంగా తెలుస్తోందని తద్వారా చాలామంది ఉద్యోగాలకు ఎంపిక కాలేదని, అందులో ఎస్సీ అభ్యర్థులు సైతం ఉన్నారన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి హరి, జిల్లా అధ్యక్షులు అంజనప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, మదనపల్లె నియోజకవర్గం అధ్యక్షులు కొండుపల్లి ప్రసాద్ బాబు, వెలుగు చంద్ర, మండల సెక్రటరీ అంబరీష్, ఎస్సి మహిళా నాయకురాలు నాగమణి, మాలతోటి నరేష్, ఎస్సి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నిత్యజీవితంలో యోగా అంతర్భాగం కావాలి

## - మదనపల్లిలో ఘనంగా సామూహిక యోగా కార్యక్రమం

## - పాల్గొన్న వివిధ శాఖల అధికారులు,ప్రజలు

## - ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





మదనపల్లె (ప్రజా సీమ) : యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవం-2026 సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం మదనపల్లి ఆర్టీసీ డిపో-1 సమీపంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితర అధికారులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు, యోగా శిక్షకుల మార్గదర్శకత్వంలో యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యోగా అభ్యాసకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర-2026 ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం దిశగా జిల్లా ముందడుగు వేస్తోందన్నారు. యోగా పట్ల ప్రజల్లో పెరుగుతున్న చైతన్యం సంతోషకరమన్నారు. తెల్లవారుజామునే పెద్దసంఖ్యలో ప్రజలు హాజరుకావడం యోగాపై వారి ఆసక్తి, అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగాను ప్రజల జీవనశైలిలో భాగం చేయాలనే సంకల్పంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతుల్యత కూడా సాధ్యమవుతుందన్నారు. జిల్లాకు కేటాయించిన ప్రత్యేక థీమ్‌కు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో జూన్ 11న హార్సిలీహిల్స్ మరియు 14న బోయకొండలో కూడా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యోగాను కేవలం యోగా దినోత్సవానికే పరిమితం చేయకుండా ప్రతిరోజూ ఆచరించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. అందుకే యోగాను ఒక రోజు కార్యక్రమంగా కాకుండా ప్రజల దైనందిన జీవనశైలిలో భాగం చేసే దిశగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపట్టిందన్నారు. నేటి పిల్లలే దేశ భవిష్యత్తుని, ఆరోగ్యవంతమైన తరం దేశ అభివృద్ధికి బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యోగా శిక్షకుడు పాల్ బ్రహ్మకుమార్ పాల్గొన్న వారితో వివిధ యోగాసనాలు చేయించి వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ హైమావతి, డ్వామా పీడీ వెంకటరత్నం, డీపీఓ రాధమ్మ, డీఆర్డీఏ పీడీ నాగేశ్వరరావు, డీఎల్డీఓ లక్ష్మీపతి, డీఎంహెచ్‌వో లక్ష్మీనరసయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, తహసీల్దార్ మాధవి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్ సిబ్బంది, విద్యార్థులు, యోగా అభ్యాసకులు, వివిధ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యమునా పుష్కరాలలో అన్నప్రసాద వితరణ మహత్తర కార్యక్రమం

## - భక్తులకు రుచి,శుచికరమైన నాణ్యమైన భోజనం

## - బ్రాహ్మణ నిత్య అన్నదాన సమాజం ద్వారకా తిరుమల చైర్మన్ నారాయణ మూర్తి

## - సహాయ,సహకారాలు అందిస్తున్న మునిగోపాల కృష్ణ దంపతులు





మదనపల్లె (ప్రజా సీమ) : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధురలో జరుగుతున్న యమునా పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, బ్రాహ్మణ నిత్య అన్నదాన సమాజం ద్వారకా తిరుమల చైర్మన్ నారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఏపీ నుండి నిపుణులైన వంట వారితో కలసి 40 మంది బృందంగా వెళ్లి రుచి, శుచి కలిగిన నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారు. ఈ మహా యజ్ఞంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. మునిగోపాలకృష్ణ, రిటైర్డ్ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఏపీ స్టేట్ ప్రివిలేజ్ కమిటీ లైఫ్ మెంబర్ ధనలక్ష్మి లు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ భాగస్వాములయ్యారు. జూన్ రెండవ తేదీన మొదలైన యమునా పుష్కరాలు 13వ తేదీ వరకు కొనసాగనున్నాయని అప్పటి వరకు ఉచిత అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని నారాయణమూర్తి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యమునా పుష్కరాల్లో గడిచిన 6 రోజులుగా వేలాది మందికి అన్నప్రసాదాన్ని ఉచితంగా అందజేయడం జరిగిందని తెలిపారు. 2008వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ నిత్య అన్నదాన సమాజం ద్వారా ఇప్పటివరకు 12 పుష్కరాలలో అన్నప్రసాదాన్ని భక్తులకు ఉచితంగా అందజేయడం జరిగిందని వెల్లడించారు. అంతే కాకుండా గడిచిన 10 సంవత్సరాలుగా ద్వారకా తిరుమలలో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతోందని వివరించారు. పుష్కర సమయంలో 12 రోజులు పాటు నదీతీరంలో జరిగే వేడుకలకు హాజరయ్యే భక్తుల ఆకలి తీర్చడమే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు కృష్ణ, కావేరి, ప్రాణహిత, గంగ, నర్మదా, సరస్వతి, గోదావరి, నది పుష్కరాలతోపాటు యమునా పుష్కరాలలోనూ తాము భాగస్వాములు కావడం జరిగిందని నారాయణమూర్తి గుర్తు చేశారు. 12 రోజులపాటు జరిగే ఈ పుష్కరాలలో ముక్కోటి దేవతలు యమునా పరిహాక పరివాహక ప్రాంతాలలో సంచరిస్తూ ఉంటారని ఈ తీర్థయాత్రలలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి దైవదర్శనం చేసుకోవడం వల్ల భగ వంతుడు ఆశీస్సులు, కృపాకటాక్షాలు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. డాక్టర్ ఎన్. ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ భక్తుల అన్నదాన సేవకే పునరంకితమైన నారాయణమూర్తి చేస్తున్న సేవలో తాము భాగస్వాములు కావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. పుష్కర సమయంలో భక్తులకు అన్న ప్రసాదాన్ని అందిస్తూ ఆధ్యాత్మిక సేవలో తరించడం మానవ జీవితానికి మోక్ష మార్గమన్నారు. ఏపీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ద్వారా భక్తులకు నాణ్యమైన రుచి కరమైన భోజనాన్ని అందించడం జరుగుతోందని తెలిపారు. ఈ పుష్కరాలకు దేశంలోని వివిధ రాష్ట్రాలతోపాటు విదేశాల నుంచి కూడా వచ్చిన భక్తులందరికీ రుచికరమైన ఆహారాన్ని వారు ఆరగించి అన్నదాత సుఖీభవ అని దీవించడం జరిగిందని గుర్తుచేశారు. భోజనాలను పాటు వివిధ ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ నిత్య అన్నదాన సమాజం ట్రస్ట్ వైస్ చైర్మన్ వెంకట పురుషోత్తమరావు, కోశాధికారి లక్ష్మీ నారాయణ శాస్త్రి, ట్రస్టీలు వెంకట సుబ్రహ్మణ్యం, పెండ్యాల ఆత్మరాం, జయంతి వర ప్రసాద్, దసిక రమేష్, సూర్య నారాయణ మూర్తి, మేనేజర్ వేంపరాల సుబ్బలక్ష్మి, దసిక లలిత, పాకశాస్త్ర నిపుణులు, స్వచ్ఛంద వాలంటీర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పై

## - వైసీపీ నియోజకవర్గస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం.
## - పాల్గొన్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి




రైల్వే కోడూరు (ప్రజాసీమ ) కోడూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నందు చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంపై కోడూరు నియోజకవర్గ స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు డీఎస్సీ గురించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం దానిపై విశ్లేషణ చర్చ మాట్లాడిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి రాయలసీమ జోన్ బూత్ కన్వీనర్ కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు పి రత్నమ్మ జడ్పిటిసి సభ్యురాలు. రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి లో మందల నాగేంద్ర నంద బాలసుబ్రమణ్యం. .లింగం లక్ష్మీకర. షేక్ ముజీబ్. నారాయణమ్మ. ఎన్ కరిముల్లా. ముద్దనూరు సుబ్బరామరాజు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ . మాజీ సర్పంచులు కస్తూరి రామకృష్ణయ్య. శ్రీరామ్ వినోద్. ఎంపిటిసి సభ్యులు తన్నీరు ఆంజనేయులు యు పుష్పలత. ఎస్ సుబ్రహ్మణ్యం రెడ్డి బి నాగరాజా. సి ముని. డివి రమణ. జి చంద్ర. రవి నాయుడు. కే. శంకరయ్య. వడ్డీ రాజారావు. పాల్గొన్నారు

# ప్రజలను ఆద్యంతం ఆకట్టుకున్న సాసవల చిన్నమ్మ కథ

## - మహిళలకు చీరలు పంపిణీ చేసిన పురుం సహదేవ




మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,కదిరి రోడ్డులోని భారతం మైదానం నందు జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా ఆదివారం రాత్రి ప్రదర్శించిన సాసవల చిన్నమ్మ కథ ప్రజలను రంజింపజేసింది. ఈ నాటకానికి రామారావు కాలనీ (3వార్డు)కు చెందిన చేనేత విభాగం నాయకులు పురుం సహదేవ ఆర్థిక సహకారం అందజేయడమే కాకుండా నాటకాన్ని తిలకించడానికి విచ్చేసిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సహదేవ మాట్లాడుతూ రోజురోజుకి కళలు అంతరించిపోతున్నాయని కావున అందరూ కళలను ప్రోత్సహించి కళాకారులను ఆదరించాలన్నారు. సాసవల చిన్నమ్మ కథలో అన్ని పాత్రలను చక్కగా ప్రదర్శించారన్నారు. సాసవల చిన్నమ్మ కథ వింటే ఎంతో పుణ్యం లభిస్తుందని, ఈ నాటక ప్రదర్శనకు తనవంతు సహకారం అందించడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. అనంతరం మహాభారతం నిర్వహకులు కొరముట్ల వెంకటేష్ (బీజేపి) మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించే మహాభారత యజ్ఞానికి పురం సహదేవ తనవంతు సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు. అదేవిధంగా ధర్మరాజు పాత్ర ధరించి రక్తికట్టించారని కొనియాడారు. ఈ ఏడాది మహాభారత యజ్ఞం దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని, ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం పురుం సహదేవను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుజాతమ్మ, గోవమ్మ, కొవ్వల హరినాథ్, శంకర్ రెడ్డి, వెంకట నాగులు, యశోదమ్మ, మనోహార్, గురు ప్రసాద్, ఆదిమూర్తి, మునెప్ప కాలనీ విశ్వనాథ్, శీనా తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చైతన్య సంస్థ చిన్నారుల యోగ విన్యాసాలు

## - ప్రశంస పత్రాలు అందజేసిన కలెక్టర్ నిశాంత్ కుమార్




మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన యోగాంధ్ర-2026 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మునిసిపల్ కమీషనర్ ప్రమీల ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటగా యోగాంధ్ర కార్యక్రమాన్ని మదనపల్లె జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ విన్యాసాలతో చిన్నారులు అందరిని అలరించారు. ఇందులో భాగంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సమయ పాలనా గురించి అవగాహన కలిగిన నృత్యాలు చేసి అందరిని అలరించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా బహుమతిని అందుకుని అందరి ప్రశంసలను పొందారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులు ప్రతీ కార్యక్రమానికి హాజరై సంస్కృతిక కార్యక్రమాలు చేస్తున్న పిల్లలకు తర్ఫీదునిచ్చిన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ. కవిత రాణిని కొనియాడారు. భవిష్యత్తులో ఈ చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# 37 మందికి పదవులు ఇచ్చారు ఇంకేం కావాలి?

## - వ్యక్తిగత విషయాలను పార్టీకి కులానికి ఆపాదించొద్దు
## -జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో 37 మంది బలిజలకు పదవులు దక్కాయి
## -అయినా విమర్శలు గుప్పించడం అర్ధరహితం
## -తెలుగుదేశం పార్టీ అన్ని కులాల వర్గాల పార్టీ,,,
## - బలిజ సామాజిక వర్గానికి టిడిపి ఎల్లప్పుడు ప్రాముఖ్యత అందిస్తుంది,,
## -అన్ని కులాలకు సమ న్యాయం చేసే పార్టీ తెలుగుదేశం,,,
## -మీడియా సమావేశం నిర్వహించిన టిడిపి బలిజ సంఘం నేతలు.






రాజంపేట(ప్రజా సీమ):స్వార్థంగా ఆలోచిస్తూ వ్యక్తిగత ప్రయోజనాలతో వైసిపికి లాభం చేకూర్చేలా ఒకరిద్దరు చేసే వ్యక్తిగత విమర్శలను పార్టీకి కులానికి ఆపాదించవద్దని తెలుగుదేశం పార్టీ బలిజ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తమకు అన్యాయం చేస్తున్నారని, పట్టించుకోవడంలేదని మాట్లాడడం అర్ధరహితమని, దాదాపు 37 మందికి రాజంపేట నియోజకవర్గంలో పదవులు కట్టబెట్టిన జగన్మోహన్ రాజు పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే ఇవి కేవలం వ్యక్తిగత కక్షతో, ప్రతిపక్ష పార్టీకి రాబోవు ఎన్నికల్లో లబ్ధి చేకూరేలా చేస్తున్న చర్యలు అని అర్థమవుతుందని వారు తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలి కానీ ఇలా కుల సంఘాల మీటింగ్లు పెట్టి విమర్శలకు చేస్తే అదే రీతిలో సమాధానం ఉంటుందని, ఎవరికైనా అన్యాయం జరిగితే అధిష్టానానికి ఫిర్యాదు చేసుకోవచ్చని వారు తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గంలో ఎవరికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలో కష్టపడిన వారికి ఎలా ప్రధానంత ఇవ్వాలో ఇన్చార్జ్ తెలుసని, అందుకే కష్టపడిన వారికి ప్రాధాన్యత అందిస్తున్నారని, పదవులు పొందిన 37 మంది బలిజ కులానికి చెందినవారు విమర్శలు చేసే వారికి కనిపించలేదా అని వారు ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కలసికట్టుగా పనిచేయాలని ఎంతగా కలిసిపోవాలని ప్రయత్నిస్తున్న కొందరు కావాలని విమర్శలు చేసన్తూ పబ్బం గడుపుతున్నారని, ఎవరు ఎంత లబ్ధి పొందారో, ఎంత సహాయం పొందారో అందరికీ తెలుసని, తెలుగుదేశం పార్టీలో ఎప్పటికీ బలిజలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని వారు తెలియజేశారు.

# శ్రీదేవరరాయి నల్లగంగమ్మ తల్లి మహిమలను చాటే భక్తి గీతం చిత్రీకరణ





సంబేపల్లి (ప్రజా సీమ): అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లె గ్రామంలో వెలసిన శ్రీ దేవరరాయి నల్ల గంగమ్మ ఆలయం ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, భక్తుల కష్టాలను తొలగించే కరుణామయిగా ప్రసిద్ధి చెందిన శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి మహిమాన్వితమైన శక్తిని ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో ప్రత్యేక భక్తి గీతం చిత్రీకరణ జరుగుతోంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తూనే అమ్మవారిపై అపారమైన భక్తిని కలిగిన కసిరెడ్డి ధనవాని, అమ్మవారిపై ఉన్న అనురాగంతో పాటు జానపద కళలపై తనకున్న అభిరుచిని ఈ పాట రూపంలో ఆవిష్కరిస్తున్నారు. నల్లగంగమ్మ తల్లి అనుగ్రహం, ఆమె లీలలు, భక్తులకు ప్రసాదించే దైవిక శక్తి, గ్రామ ప్రజల విశ్వాసాలను ప్రతిబింబించేలా ఈ పాటను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ గీతం ద్వారా అమ్మవారి చరిత్ర, ఆలయ విశిష్టత, తల్లి మహిమలను నేటి తరానికి పరిచయం చేయడంతో పాటు, దూర ప్రాంతాల్లో ఉన్న భక్తులకు కూడా ఆమె వైభవాన్ని తెలియజేయాలనే లక్ష్యంతో చిత్రీకరణ చేపట్టారు. భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా రూపొందుతున్న ఈ పాట ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. నల్లగంగమ్మ తల్లి కృపతో ఎన్నో కుటుంబాలు సుఖశాంతులు పొందాయని, భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన అమ్మవారి మహిమలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ భక్తి గీతాన్ని అంకితభావంతో రూపొందిస్తున్నామని కసిరెడ్డి ధనవాని పేర్కొన్నారు. షూటింగ్ పూర్తయిన అనంతరం ఈ పాటను యూట్యూబ్ ద్వారా విడుదల చేసి అమ్మవారికే అంకితం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్, ఈఓ దేవదాసు, భక్తులు, గ్రామస్తులు చిత్రబృందానికి పూర్తి సహకారం అందిస్తూ అమ్మవారి వైభవం మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అమ్మవారి మహిమ ప్రతి ఇంటికీ చేరాలి... నల్లగంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి భక్తునిపై నిలవాలి అనే సంకల్పంతో ఈ భక్తి గీతం రూపుదిద్దుకుంటోంది.

# కేఎన్ఆర్ కేసులో దర్యాప్తు ముమ్మరం.. కడపకు చెందిన ముగ్గురికి సిట్ నోటీసులు

కడప జూన్ 8 (ప్రజాసీమ):మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాజీ వ్యక్తిగత కార్యదర్శి కాకనూరు నాగేశ్వరరెడ్డి (కేఎన్ఆర్)కు సంబంధించిన కేసు దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరింత వేగవంతం చేసింది. భారీ మొత్తాల్లో ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై ఇప్పటికే సిట్ విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కడప జిల్లాకు చెందిన ముగ్గురు వ్యక్తులకు తాజాగా సిట్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.నోటీసులు అందుకున్న వారిలో యోగివేమన విశ్వవిద్యాలయం పాలకమండలి మాజీ సభ్యుడు, కడపకు చెందిన ప్రముఖ సూపర్ మార్కెట్ నిర్వాహకుడు, అలాగే కేఎన్ఆర్‌కు అత్యంత సన్నిహిత బంధువు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరితో కేఎన్ఆర్‌కు ఉన్న ఆర్థిక, వ్యాపార మరియు వ్యక్తిగత సంబంధాలపై వివరాలు సేకరించేందుకు సిట్ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.దర్యాప్తులో భాగంగా పలు కీలక పత్రాలు, బ్యాంకు లావాదేవీల వివరాలు, ఆస్తులకు సంబంధించిన రికార్డులను సిట్ బృందం సేకరిస్తున్నట్లు సమాచారం. నోటీసులు అందుకున్న వారిని విచారణకు హాజరుకావాలని అధికారులు ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పటికే పలువురి నుంచి వాంగ్మూలాలు నమోదు చేసిన సిట్ అధికారులు కేసుకు సంబంధించిన మరిన్ని ఆధారాలను సేకరిస్తున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా, కేసులో మరికొంతమందికి కూడా నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉందన్న ప్రచారం రాజకీయ, వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నేడు సిట్ అధికారులు కడపలో పర్యటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా స్థానికంగా పలువురు కీలక వ్యక్తులతో సమావేశాలు నిర్వహించి అదనపు సమాచారం సేకరించే అవకాశముందని సమాచారం. కేఎన్ఆర్ కేసు దర్యాప్తులో కొత్త కోణాలు వెలుగులోకి వచ్చే అవకాశంపై చర్చ సాగుతోంది. సిట్ చర్యలతో కడప జిల్లా రాజకీయ, వ్యాపార వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. విచారణ పూర్తయిన తర్వాత మరిన్ని కీలక వివరాలు బయటపడే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.అయితే, ఈవ్యవహారంపై సిట్ అధికారులు అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

# నవోదయకు ఎంపికైన సహాయమాత స్కూల్ విద్యార్థిని



(ప్రజా సీమ)జూన్ 8, ముదినేపల్లి :జవహర్ నవోదయ 2025-2026 సంవత్సరానికి సంబందించిన ప్రవేశ పరీక్షలలో ముదినేపల్లి మండలం నుండి సహాయమాత స్కూల్ విద్యార్థిని లుగలాపు భార్గవి ఎంపికయ్యింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ క్రిస్టి, ఉపాధ్యాయులు, సిబ్బంది భార్గవిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పట్టుదలతో చదివితే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు చేరుకుంటారన్నారు. స్కూల్ నుంచి ఎంపికైన భార్గవి ని చూసి వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు ఏపూరి శాంతిబాబు, కె జోసెఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారా నికి అధికారులు ప్రత్యేక తీసుకోవాలి



మార్కాపురం,జూన్ 8 : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారా నికి అధికారులు ప్రత్యేక తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలను త్వరిత గతిన పరిష్క రించే దిశగా అధికారులు పనిచేయాలని చెప్పారు. మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించి న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నూరు శాతం పరిష్కరించాలని చెప్పారు. నాలుగు వారంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను మరో వారం రోజుల్లో పరిష్కరించాలని ఆమె అధికారులకు చెప్పారు.పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో రెవెన్యూ అంశాలకు సంబంధించి161 అర్జీలు ఇతర శాఖల కు సంబంధించి 82 అర్జీలు వచ్చాయని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో మార్కాపు రం నియోజకవర్గ స్థాయి లోనాలుగు వారాల పాటు నాలుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మాల ను నిర్వహించడం జరిగిందన్నారు. త్వరలో ఎర్రగొండ పాలెం నియోజకవర్గ స్థాయిలో ఒక నెలలో 4వారాల పాటు4 ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్య క్రమాలను నిర్వహించ డానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి శివరామిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనీష్, జిల్లా పంచాయతీ అధికారి బాలు నాయక్, విద్యుత్ శాఖ ఎస్.సి అబ్దుల్ కరీం,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్ రావు, జిల్లా రవాణాశాఖ అధికారి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు గంపలగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద నల్లరిబ్బన్లు ధరించి ఆందోళన చేపట్టిన వీఆర్వోలు

తిరువూరు:జూలై 8, (ప్రజా సీమ): తిరువూరు తహసిల్దార్ కార్యాలయం,గంపలగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద నల్లరిబ్బన్లు ధరించి ఆందోళన చేపట్టిన వీఆర్వోలు.అధికారుల వేధింపుల కారణంగా ఆత్మహత్య కు పాల్పడిన కర్నూలు జిల్లా వెంకయ్యపల్లి వీఆర్వో మహమ్మద్ హుస్సేన్.ఏపీఏఆర్ఎస్ జేఏసీ పిలుపు మేరకు మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించాలని, వేధింపులకు పాల్పడిన అధికారులపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసి అనంతరం తహసిల్దార్ డి.చంద్రమౌళికి మెమోరాండం అందజేశారు.

# కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

- రెండేళ్ల వైఫల్యాలపై వైసీపీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- హాజరైన వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్
- పెద్దసంఖ్యలో విచ్చేసిన వివిధ పార్టీల నాయకులు





మదనపల్లె (ప్రజా సీమ) : కూటమి ప్రభుత్వం సదరన్ స్లాట్ బుకింగ్ లేకుండా బ్లాక్ చేయడంతో వికలాంగులు సర్టిఫికేట్ల కోసం నానాపాట్లు పడుతున్నారని మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కూటమి ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డారు.చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అనే అంశపై మదనపల్లె దేశాయ్ ఫంక్షన్ హాల్లో వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి వైకాపా నాయకులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు,మేధావులు,యువజన ప్రతినిధులు,సామాజిక కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరయ్యారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,సీపీఐ నాయకులు కృష్ణప్ప,సీపీఐ ప్రతినిధులు కృష్ణప్ప,మురళి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ,జింక వెంకటచలపతి,ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి సయ్యద్ రెహామాన్ హాజరైనారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ దురాగతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది.అందరూ ఆసక్తిగా తిలకించారు.రౌండ్ టేబుల్ సమావేశంలో సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చి హామీల ప్రతుల అధికారంలోకి వచ్చిన తరువాత చిత్తు కాగితలు అనే రీతిలో చంద్రబాబునాయుడు పాలన వుందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేశారని విమర్శలు గుప్పించారు.సదరన్ సర్టిఫికేట్ల కోసం వికలాంగుల బాధలు అన్ని,ఇన్ని కావు అన్నారు.సదరన్ స్లాట్ బుకింగ్ సర్వర్లు బ్లాక్ చేయడంతో స్లాట్ బుక్ కావడం లేదని,దీంతో వికలాంగులు ఫించను పొందడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వికలాంగులకు పించను ఇవ్వకుండా ఎగ్గొట్టడానికే ఈ విధంగా చేస్తున్నారని మండిపడ్డారు.మహిళలు,యువత,రైతులు,విద్యార్థులు, నిరుద్యోగులను నమ్మించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు నేడు ఆ హామీల గురించి మాట్లాడటానికే వెనుకాడుతున్నారని పేర్కొన్నారు.నిరుద్యోగులకు ఇవ్వాల్సిన భృతి,మహిళలకు ప్రకటించిన ఆడబిడ్డ నిధి,రైతుభరోసా వారికి హామీ ఇచ్చిన మద్దతు,సామాజిక భద్రత పథకాల అమలు ఎక్కడా కనిపించడం లేదని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలను అన్నివిధాలా మోసం చేసిందని తీవ్రస్థాయిలో విమర్శించారు.ఎన్నికల ముందు ఆకాశానికెత్తిన హామీలు అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా గాలికొదిలేశారని,ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేస్తూ మోసపూరిత పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలను అన్ని విధాలా మోసం చేసిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఎన్నికల ముందు ఆకాశానికెత్తిన హామీలు అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా గాలికొదిలేశారని,ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేస్తూ మోసపూరిత పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు.మాజీ మునిసిపల్ చైర్మన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కంటే రాజకీయ కక్షసాధింపు,ప్రచార ఆర్భాటాలు,అబద్ధాల ప్రచారమే ఈ ప్రభుత్వ ప్రధాన అజెండాగా మారిందని విమర్శించారు.సీపీఐ నాయకులు కృష్ణప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, మహిళలు,రైతులు,యువత, కార్మికులు తీవ్ర నిరాశలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.జింకా చలపతి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేసి,పేదల జీవితాలను అంధకారంలోకి నెట్టివేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.ప్రజలకు ఇచ్చిన ఒక్క ప్రధాన హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేని ఈ ప్రభుత్వం నైతికంగా అధికారంలో కొనసాగే హక్కును కోల్పోయిందని అభిప్రాయపడ్డారు.సీపీఐ ప్రతినిధి మురళి మాట్లాడుతూ పెట్రోల్,డీజిల్,గ్యాస్,విద్యుత్ ఛార్జీలు,నిత్యవసర ధరలను అమాంతం పెంచి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కుతూ కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి సయ్యద్ రెహామాన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి,నేడు అదే ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వ వైఖరిని ఖండించారు.ఈ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం,ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్షంగా వైఎస్సార్సీపీ చేపట్టిన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. 12 వతేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు ర్యాలీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని,కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని సమావేశం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వివిఎస్.రెడ్డి,నాయకులు రాజేంద్ర నాయుడు,కేశవ రెడ్డి,ఆర్.ఐ రమణా రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మస్తాన్ ఖాన్,డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,ఎస్టీ సెల్ స్టేట్ జాయింట్ సెక్రటరీ ఆవుల మల్లికార్జున,వెలుగు చంద్ర,బీరంగి రేవతి,వినూత బాయి,రేణుక,రాధాకృష్ణ,సురేంద్ర,జయభారత్ రెడ్డి,శేఖర్ రెడ్డి,సురేంద్ర,ప్రసాద్ బాబు,శ్రీనివాసులు,ఎన్‌కె ఇర్ఫాన్,ఈశ్వర్ నాయక్,పాల్ చంద్రశేఖర్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,మధు,శీలం రమేష్,కొత్తపల్లి మహేశ్,ఎన్.ఇర్ఫాన్,శారదా రెడ్డి,శ్యామల,అపర్ణ,నాగమణి,ధనలక్ష్మి,మంజుల,అమ్మా జాన్,మేరీ,బండపల్లి వెంకటరమణ,యూనస్,తాజ్ బాషా (క్వాలిటీ నట్స్),అబ్దుల్లా,శరత్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,నాగరాజా రెడ్డి,రమణ,వడిగల శ్రీకాంత్,చరణ్,షేక్ జబి,తాజ్ భాషా,కోటూరు ఈశ్వర్,మహమ్మద్ ఖాన్,విష్ణువర్ధన్ రెడ్డి,జివి ప్రసాద్, ఎం.ఫిర్దౌస్ ఖాన్,మజ్జిగ కేశవ యాదవ్,ఆవుల విశ్వనాథ్,చీకలబైలు చంద్ర,చలపతి,నత్తార్,తాలే సుబ్రహ్మణ్యం,వేణుగోపాల్ రెడ్డి,సమద్,సాధిక్,భాను,మహేశ్,వైఎస్సార్సీపీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,అనుబంధ విభాగాల నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు,మేధావులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మూడు రోజుల అగ్నిప్రమాద నివారణ, ప్రథమ చికిత్స శిక్షణ ముగింపు

గుడివాడ, జూన్ 8: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో గుడివాడ అగ్నిమాపక కేంద్రం పరిధిలోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బందికి నిర్వహించిన మూడు రోజుల అగ్నిప్రమాద నివారణ, అత్యవసర పరిస్థితుల నిర్వహణ మరియు ప్రథమ చికిత్స శిక్షణా కార్యక్రమం సోమవారం విజయవంతంగా ముగిసింది. జూన్ 6 నుండి 8 వరకు జరిగిన ఈ శిక్షణలో అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే విధానం, భవనాల నుంచి సురక్షితంగా తరలింపు (ఎవాక్యుయేషన్), అగ్నిమాపక పరికరాల వినియోగం, ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సిబ్బందికి సిద్ధాంతపరంగా, ప్రాయోగికంగా అవగాహన కల్పించారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన మాక్ డ్రిల్ విశేష ఆకర్షణగా నిలిచింది. అగ్నిప్రమాద పరిస్థితిని కృత్రిమంగా సృష్టించి, అలారం మోగిన వెంటనే ఎలా స్పందించాలి, అత్యవసర నిష్క్రమణ మార్గాలను ఎలా వినియోగించాలి, అగ్నిమాపక పరికరాలతో మంటలను ఎలా అదుపు చేయాలి, గాయపడిన వారికి ప్రథమ చికిత్స ఎలా అందించాలనే అంశాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అదేవిధంగా అగ్నిమాపక శాఖ అధికారులు వాటర్ డెమో నిర్వహించి, అగ్నిమాపక వాహనంలోని బ్రాంచ్ పైపుల వినియోగ విధానాన్ని వివరించారు. వివిధ రకాల ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లను ఏ రకమైన మంటలకు ఎలా ఉపయోగించాలో ప్రాక్టికల్‌గా శిక్షణ అందించారు. సిబ్బంది స్వయంగా అగ్నిమాపక పరికరాలను ఉపయోగిస్తూ శిక్షణలో పాల్గొన్నారు. విద్యుత్ పరికరాల సురక్షిత వినియోగం, గ్యాస్ లీకేజీల నివారణ, ధూమపానం మరియు బహిరంగ మంటల నియంత్రణ, అత్యవసర నిష్క్రమణ మార్గాలను ఎల్లప్పుడూ ఖాళీగా ఉంచడం, అగ్నిమాపక పరికరాల భద్రతా తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.

ముగింపు కార్యక్రమంలో విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో భద్రతా సంస్కృతి పెంపొందించడం అత్యంత అవసరమని అన్నారు. ఈ శిక్షణ సిబ్బందిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు అగ్నిమాపక అధికారి కె. క్రాంతి కుమార్, శిక్షణ బోధకులు టి. శ్రీనివాసరావు, జి. శ్రీనివాసరావు పాల్గొని శిక్షణ అందించగా, గుడివాడ అగ్నిమాపక కేంద్ర సిబ్బంది కార్యక్రమ నిర్వహణలో సహకరించారు.

# ఆరోగ్యం



## ఈ 3 డ్రింక్స్ తాగితే క్యాన్సర్ జన్మలో రాదట! హార్వర్డ్ డాక్టర్ చెప్పిన కీలక విషయం

క్యాన్సర్..ఈ పేరు వింటే చాలామంది గుండెల్లో వణకుపుడుతుంది. ఒకప్పుడు క్యాన్సర్ ని ధనవంతుల రోగంగా పరిగణించేవాళ్లు.. అయితే ఇప్పుడు మారిన ప్రజల జీవనశైలి,ఆహార అలవాట్లు కారణంగా అందరినీ టెన్షన్ పెడుతుంది. క్యాన్సర్ లో రకరకాలు ఉన్నాయి. కొన్ని రకాల క్యాన్సర్లు అయితే చివరి స్టేజ్ దాకా బయటపడవు. కనీసం దాని లక్షణాలు కూడా కనబడుతుంది. తీరా క్యాన్సర్ వచ్చింది అని తెలుసుకునే సరికి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుంది. ప్రస్తుతం మనదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. అయితే మనం క్యాన్సర్ బారిన పడకూడదంటే వెంటనే మన జీవనశైలి,ఆహార అలవాట్లను మార్చుకోవడం తప్పనిసరి. రుచిగా ఉందని ఏది పడితే అది తినడం, ఏది పడితే అది తాగడం వంటి అలవాట్లను వెంటనే మార్చుకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చు. అయితే భవిష్యత్తులో మీరు క్యాన్సర్ బారిన పడకూడదు అంటే మీ ఆహారంలో కొన్ని మార్పులు తప్పనిసరిగా చేయాల్సిందే. యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ ఫుడ్స్ తినడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే 3 రకాల డ్రింక్స్ గురించి హార్వర్డ్ ట్రైన్డ్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ లో ఓ వీడియో ద్వారా సూచించారు. డాక్టర్ సేథీ చెప్పిన ఆ 3 యాంటీ క్యాన్సర్ డ్రింక్స్ ఏవో ఇక్కడ చూడండి. యాంటీ క్యాన్సర్ డ్రింక్స్ ఇవే గ్రీన్ టీ డాక్టర్ సేథీ ప్రకారం.. గ్రీన్ టీ తరచుగా తాగడం వల్ల క్యాన్సర్ ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇందులో క్యాన్సర్ తో పోరాడటానికి సాయపడే కాటెచిన్ మాచా అనే ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కాబట్టి ప్రతి రోజూ గ్రీన్ టీ తీసుకోవడం వల్ల క్యాన్సర్ ప్రమాదానికి చెక్ పెట్టవచ్చు. గ్రీన్ స్మూతీ భవిష్యత్తులో క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ప్రతిరోజూ ఆకుపచ్చ కూరగాయలతో చేసిన స్మూతీలను తాగాలని డాక్టర్ సేథీ చెబుతున్నారు. ఇందుకోసం పాలకూర, దోసకాయ, కాలే ఆకుకూర,అల్లం,వాము అన్నీ కలిపి గ్రైండ్ చేసుకొని తాగడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ లభిస్తాయి. ఈ గ్రీన్ స్మూతీ యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో నిండి ఉంటుంది. దీనిని రోజూ తాగడం వల్ల క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుందని డాక్టర్ సేథీ చెప్పారు. పసుపు పాలు మన వంటగదుల్లో తప్పనిసరిగా ఉండే పదార్థం పసుపు. ఈ పసుపు మన ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. క్యాన్సర్ ప్రమాదాన్ని ఇది చాలావరకు తగ్గించగల పవర్ ఫుల్ పదార్థం పసుపు. పసుపులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయాల్ లక్షణాలున్నాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించడంలో సాయపడుతుంది. పసుపులో ఉండే కుర్కుమిన్ అనే సమ్మేళనం శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. డాక్టర్ సేథీ సూచించిన ప్రకారం పసుపు పాలను ఎలా తయారుచేయాలంటే..ఒక గ్లాసు బాదంపాలలో పసుపు,నల్ల మిరియాల పొడిని కలిపి తాగవచ్చు.

## ఎముకలకు పుష్టి,ఎన్నో అనారోగ్యాలకు సంజీవని 'గోంద్ లడ్డు'..ఎలా చేసుకోవాలంటే



తెలుగు వంటలు

మనదేశంలో ముఖ్యంగా నార్త్ ఇండియాలో అత్యంత ప్రజాదరణ పొందిన, పోషకమైన వంటకాల్లో గోంద్ లడ్డు ఒకటి.సాధారణంగా దీన్ని చలికాలంలో ఎక్కువగా తయారుచేస్తుంటారు. మిగతాకాలాల్లో కూడా దీన్ని తయారుచేస్తుంటారు. ఇది కేవలం రుచికరమైన తీపి వంటకం మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేసే ఒక బలవర్ధకమైన ఆహారం. సంప్రదాయబద్ధంగా ప్రసవం తర్వాత స్త్రీలకు, అలాగే చలికాలంలో శరీరానికి వెచ్చదనాన్ని, రోగ నిరోధక శక్తిని పెంచడానికి,ఎముకలకు పుష్టినిచ్చే ఈ లడ్డూలను తయారుచేస్తారు. గోంద్ లడ్డు తయారీకి సాధారణంగా ఇంట్లో లభించే, సులభంగా దొరికే పదార్థాలు అవసరం అవుతాయి. ఈ పదార్థాలన్నీ పోషకాలతో నిండి ఉంటాయి. గోంద్ లడ్డూని మీ ఇంట్లోనే సలుభంగా తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

గోంద్ లడ్డు తయారీకి కావాల్సిన పదార్థాలు -గోంద్ -బాదంపప్పు -జీడిపప్పు -ఖర్బూజ గింజలు -నెయ్యి -గసగసాలు -ఎండుకొబ్బరి తురుము -గోధుమ పిండి -బెల్లం.

గోంద్ లడ్డు తయారీ విధానం -ముందుగా పావు కప్పు బాదంపప్పు,పావుకప్పు జీడిపప్పులను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. మొత్తం కలిపి అరకప్పు ఉండాలి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో 1 కప్పు ఎండుకొబ్బరి తురుము వేసి మీడియం మంట మీద 2-3 నిమిషాలు వేయించి ఓ ప్లేట్ లోకి తీసి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద ఉన్న బాండీలోనే 2 టేబుల్ స్పూన్ల గసగసాలు వేసి చిట్లనివ్వాలి. ఆ తర్వాత వీటిని ఓ ప్లేట్ లోకి తీసుకొని పక్కన పెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద ఉన్న బాండీలోనే పావు కిలో నెయ్యిలో కొంత వేసి అందులో కట్ చేసుకున్న డ్రైఫ్రూట్స్, 2 టేబుల్ స్పూన్ల ఖర్బూజ గింజలు కూడా వేసి 1 నిమిషం తక్కువమంట మీద వేయించి తీసి పక్కన పెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద బాండీలో ఇంకొంచెం నెయ్యి వేసి వేడి చేశాక ఇందులో 100 గ్రాముల గోంద్(అకాసియా గమ్)వేసి వేయించాలి. గోంద్ వేగి సగ్గుబియ్యంలా పొంగుతుంది. అప్పుడు దాన్ని తీసి ఓ ప్లేట్ లో పెట్టుకోండి. -వేయించిన గోంద్ చల్లారిన తర్వాత దాన్ని మిక్సీ గిన్నెలో వేసి 2-3 సార్లు పల్స్ ఇస్తూ చేసుకుంటే చాలు. -ఇప్పుడు స్టవ్ మీద బాండీలొ ఇంకొంచెం నెయ్యి వేసి వేడి చేసి అందులో 100 గ్రాముల గోధుమ పిండి వేసి మంచి రంగు,సువాసన వచ్చేదాకా కలుపుతూ వేపుకోవాలి. -గోధుమపిండి మంచి సువాసన వస్తున్న సమయంలో దాన్ని వేయించి అన్నీ పెట్టుకున్న ప్లేట్ లో వేసేయండి. మక్సీలో పల్స్ చేసుకున్న గోంద్ కూడా ఇందులో వేసి మొత్తం అన్నీ కలిసేలా కలుపుకోండి. -తర్వాత స్టవ్ మీద బాండీలో ఇంకొంచెం నెయ్యి వేసి అందులో 250 గ్రాముల బెల్లం తరుము వేసి ఓ తీగ పాకం వచ్చేదాకా మరిగించాలి. పాకం చిక్కగా ఉన్నప్పుడు అందులో అర టేబుల్ స్పూన్ యాలకల పొడి,అర టేబుల్ స్పూన్ సొంటి పొడి వేసి బాగా కలిపి స్టవ్ ఆపేసేయండి. -ఇప్పుడు బెల్లం పాకంలో వేయించిన పదార్థాల మిశ్రమం మొత్తం వేసేసి బాగా కలిపి 5 నిమిషాలు పక్కన ఉంచండి. -మిశ్రమం కొంచెం వేడిగా ఉన్నప్పుడే చేతికి నెయ్యి రాసుకొని కొంచెం కొంచెం మిశ్రమాన్ని తీసుకొని అద్దూల్లా చుట్టుకోండి. అంతే గోంద్ లడ్డు రెడీ.

## ఘాటుగా,కారంగా..మిగిలిపోయిన అన్నంతో ఘుమఘుమలాడే తమలపాకు రైస్



మిగిలిపోయిన అన్నంతో ఎగ్ ఫ్రైడ్ రైస్, పులిహోర,టమాటో రైస్ వంటివి చేసుకునే బదులు ఓ సారి తమలపాకు రైస్ రెసిపిని ట్రై చేయండి. ఘాటుగా కారంగా ఘుమఘుమలాడుతూ చాలా రుచిగా ఉంటుంది తమలపాకు రైస్. మిగిలిపోయిన అన్నం అనే కాదు అప్పటికప్పుడు వండిన అన్నంతో కూడా ఇది ప్రిపేర్ చేసుకోవచ్చు. లంచ్ బాక్సులకి కూడా పర్ఫెక్ట్ గా ఉంటుంది. ఆరోగ్యానికి బోలెడంత మేలు చేసే తమలపాకులతో చేసే ఈ రైస్ ని మీ ఇంట్లోనే సులభంగా ఎలా ప్రిపేర్ చేసుకోవాలో ఇక్కడ చూడండి. తమలపాకు అన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు -పల్లీలు -ఎండుమిర్చి -తమలపాకులు -ఉల్లిపాయలు -ఆయిల్ -ఉప్పు -పసుపు -జీలకర్ర -ఆవాలు -నువ్వులు -మినపప్పు -వెల్లుల్లి.

**తమలపాకు రైస్ తయారీ విధానం -**ముందుగా స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో 10 వెల్లుల్లి రెబ్బలు, 2 టేబుల్ స్పూన్ల మినపప్పు వేసి మినపప్పు మంచి సువాసన వచ్చి రంగు మారే సమయంలో ఇందులో 5 ఎండుమిరపకాయలు వేసి వేపండి. -ఇప్పుడు అందులో రెండున్నర టేబుల్ స్పూన్ల నువ్వులు వేసి చిట్లనిచ్చి స్టవ్ ఆఫ్ చేసేయండి. -తర్వాత ఈ మిశ్రమం మొత్తాన్ని మిక్సీ గిన్నెలో వేసి మెత్తని పొడిగా గ్రైండ్ చేసుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద అదే గిన్నె పెట్టి అందులో 4 టేబుల్ స్పూన్ల ఆయిల్ పోసి వేడి చేసి అందులో పావు కప్పు పల్లీలు వేసి ఎర్రగా వేగనిచ్చాక ముప్పావు టీస్పూన్ జీలకర్ర, ముప్పావు టీస్పూన్ ఆవాలు, 1 కప్పు ఉల్లిపాయ తరుగు, రుచికి సరిపడా ఉప్పు, చిటికెడు పసుపు వేసి వేపుకోండి.ఉల్లిపాయలు మెత్తబడిన తర్వాత అందులో 5 తమలపాకుల సన్నని తరుగు వేసి మూడు నిమిషాలు వేపుకోండి. ఎక్కువగా వేపితే తమలపాకుల్లోని ఘాటు,సువాసన పోతాయని గుర్తుంచుకోండి. -తర్వాత అందులో వండిన అన్నం లేదీ మిగిలిపోయిన అన్నం,గ్రైండ్ చేసుకున్న పొడి వేసి పెద్ద మంట మీద 2-3 నిమిషాలు కలబెడుతూ ఉండండి. తర్వాత స్టవ్ ఆఫ్ చేసేయండి. అంతే తమలపాకు అన్నం రెడీ.

## టీ,కాఫీ బదులు ఇది 1 కప్పు తాగితే చాలు.. జన్మలో హాస్పిటల్ గుమ్మం తొక్కరు!



నగ్గుబియ్యం మఖానా ఖీర్ తయారీకి కావాల్సిన పదార్థాలు -పాలు -బెల్లం -సగ్గుబియ్యం -మఖానా -బాదంపప్పు -పిస్తాపప్పు -నెయ్యి -యాలకలు -కుంకుమ పువ్వు

నగ్గుబియ్యం మఖానా ఖీర్ తయారీ విధానం -ముందుగా పెద్ద సైజులో ఉండే అరకప్పు సగ్గుబియ్యం కనీసం 2 గంటలు నీళ్లలో నానబెట్టండి. -తర్వాత స్టవ్ మీద ఓ గిన్నె పెట్టి అందులో అరకప్పు తురిమిన బెల్లం వేసి,ఇందులోనే పావు కప్పు నీళ్లు పోసి బెల్లాన్ని కరిగించాలి. జస్ట్ బెల్లం కరిగిన తర్వాత 1 నిమిషం వేడి చేసా గిన్నెను పక్కనపెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 1 టీస్పూన్ నెయ్యి వేసి వేడి చేశాక 1 కప్పు పూల్ మఖానా వేసి ఫ్రై చేసుకోండి. 3-4 నిమిషాలు కలుపుతూ బాగా ఫ్రై చేసిన తర్వాత వీటిని ఓ ప్లేట్ లోకి తీసి పక్కన పెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద ఉన్న పాన్ లోనే మూడున్నర కప్పుల పాలు(750 %ఎశ్రీ%) పోసి అవి పొంగువచ్చేదాకా మరిగించుకోవాలి. -పాలు మరగడం ప్రారంభమయ్యాక అందులో నానబెట్టిన సగ్గుబియ్యం వేసి కలపండి. ఇందులో కొంచెం కుంకుమ్మ పువ్వు కూడా వేసి బాగా కలుపుతూ ఉడికించాలి -ఇదే సమయంలో ఓ మిక్సీ గిన్నెలో 10 బాదంపప్పులు, 1 టీస్పూన్ పిస్తా పప్పు, 4 యాలకలు వేసి మెత్తని పొడిలా గ్రైండ్ చేసుకోండి. -సగ్గుబియ్యం ఉడికిన తర్వాత అందులో గ్రైండ్ చేసుకున్న బాదం పిస్తా పొడిని వేసి బాగా కలిపి 1-2 నిమిషాలు ఉడికించాక ఇందులో సన్నగా తరిగిన 5 బాదంపప్పు ముక్కలు,ఫ్రై చేసి ఉంచిన పూల్ మఖానా వేసి బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేసేయండి. -కొద్దిగా చల్లారిన తర్వాత ఈ పాయసంలో ముందుగా తయారుచేసుకున్న బెల్లం సిరప్ ని వడకట్టి పోసి బాగా కలపండి. అంతే టేస్టీ సగ్గుబియ్యం మఖానా ఖీర్ రెడీ.

# సినిమా న్యూస్



## మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిన రష్మిక.. అదృష్టం అంటే ఈమెదే!





భారతీయ సంగీత ప్రపంచంలో 'భారతరత్న' ఎం.ఎస్. సుబ్బులక్ష్మి స్థానం అజరామరం. ఆమె జీవిత కథ ఆధారంగా రాబోతున్న ప్రతిష్టాత్మక బయోపిక్ గురించి ఎప్పటికప్పుడు ఆసక్తికరమైన వార్తలు వస్తూనే ఉన్నాయి. మొదట ఈ పాత్ర కోసం నేచురల్ బ్యూటీ సాయి పల్లవి పేరు గట్టిగా వినిపించినా, ఇప్పుడు సీన్ పూర్తిగా మారిపోయింది. మన 'నేషనల్ క్రష్' రష్మిక మందన్న ఈ గోల్డెన్ ఛాన్స్‌ను దక్కించుకుందనే వార్త టాలీవుడ్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆ క్రేజీ అప్డేట్స్ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

సాయి పల్లవి అవుట్.. రష్మిక ఇన్: సంగీత దిగ్గజం ఎం.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్‌ను 'జెర్సీ' ఫేమ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పాత్రకు సాయి పల్లవి అయితే పర్‌ఫెక్ట్ అని మేకర్స్ భావించినప్పటికీ, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుందట. ఇక ఈ క్రమంలోనే ఆ అదృష్టం రష్మిక మందన్నను వరించింది. పుష్ప, యానిమల్ సినిమాలతో ఫుల్ ఫామ్‌లో ఉన్న రష్మికకు ఇది కెరీర్‌లోనే మైల్ స్టోన్ మూవీ కానుంది.

సీక్రెట్‌గా లుక్ టెస్ట్ కూడా పూర్తి: ఈ బయోపిక్ కోసం రష్మికకు అప్పుడే ప్రత్యేకంగా 'లుక్ టెస్ట్' కూడా నిర్వహించినట్లు టాలీవుడ్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ లుక్ టెస్ట్ కోసం ప్రత్యేకంగా సాంప్రదాయ దుస్తులను డిజైన్ చేశారట. ఇక క్లాసికల్ లుక్‌లో రష్మిక చాలా పర్‌ఫెక్ట్‌గా ఒదిగిపోయిందని, అందుకే చిత్రబృందం ఆమెను ఫైనల్ చేయడానికి మొగ్గు చూపిందని ఇండస్ట్రీ టాక్. అనిరుధ్ మ్యూజిక్ మ్యాజిక్:

ఎం.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్ అంటే కచ్చితంగా సంగీతానికి పెద్ద పీట వేయాల్సిందే. అందుకే ఈ సినిమా కోసం మోస్ట్ వాంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్‌ను రంగంలోకి దించుతున్నారు. గతంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి పనిచేసిన అనిరుధ్, ఇప్పుడు ఈ క్లాసికల్ బయోపిక్‌కు ఎలాంటి స్వరాలు అందిస్తారనే కుతూహలం అందరిలోనూ నెలకొంది.



## పింక్ వైబ్స్‌లో ఖుషీ కపూర్... ఫ్యాన్స్‌ను ఫిదా చేసిన లుక్!

బాలీవుడ్ యంగ్ బ్యూటీ, శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ తన సరికొత్త ఫోటోషూట్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. ఒక లగ్జరీ హోటల్ రూమ్‌లో ఆమె దిగిన స్టైలిష్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, యూత్‌ఫుల్ ఎనర్జీ అండ్ కాన్ఫిడెన్స్‌తో ఆమె ఇచ్చిన పోజులు కుర్రాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. కంఫర్ట్‌కు, అల్ట్రా మోడ్రన్ ఫ్యాషన్‌కు సరికొత్త డెఫినిషన్ ఇస్తూ ఖుషీ కపూర్ చేసిన ఈ మ్యాజిక్ లుక్ విశేషాలు ఇప్పుడు చూద్దాం. అదిరిపోయిన పింక్ కో-ఆర్డ్ సెట్: ఖుషీ కపూర్ ఈ ఫోటోషూట్ కోసం ఎంచుకున్న డ్రెస్సింగ్ స్టైల్ చాలా డిఫరెంట్‌గా ఉంది. బ్లష్ పింక్, బేజ్ కలర్ కాంబినేషన్‌లో ఉన్న 'ప్లాయిడ్ క్రాప్డ్ బ్రాలెట్'ధరించి, దానికి మ్యాచింగ్‌గా ఓవర్‌సైజ్డ్ లైట్‌వెయిట్ షర్ట్‌ను ఓపెన్‌గా వేసుకుంది. ఇక దీనికి తోడు రౌండ్ వెస్ట్రన్ స్టైల్ బకిల్ బెల్ట్ ఉన్న మ్యాచింగ్ మినీ స్కర్ట్‌తో ఆమె లుక్ నెక్స్ట్ లెవెల్‌కు వెళ్ళిపోయింది. కాన్వర్స్ షూస్ హైలైట్: ఈ పింక్ వైబ్స్ లుక్‌లో అన్నిటికంటే ప్రత్యేకంగా నిలిచింది ఆమె వేసుకున్న షూస్. 'కాన్వర్స్ ఇండియా' బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఖుషీ కపూర్.. తన డ్రెస్‌కు సింక్ అయ్యేలా క్లాసిక్ మోవ్-పింక్, వైట్ కాంబినేషన్ హై-టాప్ చక్ టేలర్ కాన్వర్స్ స్నీకర్స్ వేసుకుంది. ఇక మంచం మీద క్యాజువల్‌గా కూర్చుని పోజులిస్తూ.. "ఔుం ఖ జశీఅజవతీంవ ఎఱఅఅఱ ఱఎ" అంటూ క్యాప్షన్ పెట్టి, స్టైల్‌తో పాటు కంఫర్ట్ కూడా ఇంపార్టెంట్ అని నిరూపించింది. నెట్‌ఫ్లిక్స్ మూవీ తర్వాత: గత ఏడాది నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ అయిన 'నాదానియాన్' సినిమాతో ఖుషీ కపూర్ డిజిటల్ స్క్రీన్‌పై సందడి చేసింది. ఢిల్లీకి చెందిన ఒక రిచ్ స్కూల్ అమ్మాయి.. తన ఫ్యామిలీ, క్లాస్‌మేట్స్‌పై పగ తీర్చుకోవడానికి ఒక బాయ్‌ఫ్రెండ్‌ను అద్దెకు తెచ్చుకుంటే ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి అనే కథతో ఈ మూవీ వచ్చింది. ఇక ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించినంత సక్సెస్ సాధించనప్పటికీ, ఖుషీ నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయి.

సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఖుషీ కపూర్‌కు ఉన్న ఫాలోయింగ్ వేరు. నిత్యం సరికొత్త ట్రెండ్స్ సెట్ చేస్తూ ఫ్యాషన్ ఐకాన్‌గా మారుతున్న ఈ బాలీవుడ్ రైజింగ్ స్టార్, ఈ లేటెస్ట్ క్యూట్ అండ్ హాట్ లుక్‌తో నెటిజన్ల మనసులను దోచేసింది. ఇక అటు గ్లామర్, ఇటు క్యాజువల్ స్టైల్‌ను ఇంత పర్‌ఫెక్ట్‌గా బ్యాలెన్స్ చేయడం కేవలం ఖుషీ కపూర్‌కే సాధ్యమంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## ఆడది ఆట వస్తువు? 'పెద్ది' వివాదంపై నిత్యామీనన్ సంచలన వ్యాఖ్యలు!





మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో వచ్చిన -పెద్ది- చిత్రం ప్రస్తుతం ఒక పెద్ద వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ పాత్రను మితిమీరిన గ్లామర్‌తో -హైపర్‌సెలివలైజ్- (అతిగా శృంగారభరితంగా) చేసి చూపించారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం కమర్షియల్ హంగుల కోసం హీరోయిన్ పాత్రను ఈ స్థాయిలో ఒక గ్లామ్ వస్తువులాగా చూపించడంపై కొందరి నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర పరిశ్రమలో మహిళల చిత్రణపై చాలా మంది తమ అభిప్రాయాలను తెలిపారు. ఇప్పుడు ప్రముఖ నటి నిత్య మీనన్ చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారాయి. సినిమాల్లో మహిళలను కేవలం గ్లామర్ బొమ్మలుగా చూపించడం అనేది కేవలం దక్షిణాది చిత్ర పరిశ్రమకే పరిమితం కాలేదని.. ఇది మొత్తం గ్లోబల్ సినిమా రంగంలోనే ఒక ట్రెండ్‌గా మారిపోయిందని నిత్య మీనన్ స్పష్టం చేశారు. ఒక ఇంటర్వ్యూలో నిత్యా మాట్లాడుతూ... ఈ సమస్యకు ప్రధాన కారణం సినిమాల్లో పెరిగిపోయిన -హైపర్-కమర్షియలైజేషన్- (అతిగా వ్యాపారమయం కావడం) అని విశ్లేషించారు. బాక్సాఫీస్ వద్ద మ్యాసివ్ విజయాన్ని అందుకోవడం కోసం... ప్రేక్షకులను కేవలం ఉద్వేగానికి .. శృంగార రసంతో రోమాంచితంగా ఆకర్షించేందుకు ఎలాంటి అంశాలనైనా జోడించడానికి మేకర్స్ వెనకాడటం లేదని.. ఇది ఖచ్చితంగా హద్దులు దాటడమేనని నిత్యా అభిప్రాయపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో నటీమణులు కేవలం బాధితులుగా మిగిలిపోవాల్సిన అవసరం లేదని... వారు తమకంటూ కొన్ని ఎల్లలు గీసుకోవాలని నిత్య హితవు పలికారు. తెరపై నటిస్తున్న నటీనటులు తమను వస్తువులాగా చూపిస్తామంటే అంగీకరించలేమని కచ్చితంగా చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. అయితే కెరీర్ ప్రారంభం నుండి కమర్షియల్ సినిమాల్లో ఇలాంటి పాత్రలు చేస్తూ... సడన్‌గా ఒకరోజు వద్దంటే ఇండస్ట్రీ సీరియస్‌గా తీసుకోకపోవచ్చని పేర్కొన్నారు. అంతిమంగా ఇది సదరు నటి ప్రాధాన్యతలపై ఆధారపడి ఉంటుందని... కేవలం స్టార్ హోదా మాత్రమే కావాలనుకుని దేనికైనా సిద్ధపడితే అది వారు తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమే అవుతుందని తేల్చిచెప్పారు. తన కెరీర్ గురించి ప్రస్తావిస్తూ.. తాను గ్లామర్ హద్దులు దాటడానికి ఇష్టపడనందువల్లే కొన్ని రకాల పెద్ద సినిమాలు, జానర్లు తనను వెతుక్కుంటూ రాలేదని నిత్య మీనన్ బహిరంగంగా అంగీకరించారు. అయినా చౌకబారు కీర్తి కంటే తన ఆత్మగౌరవానికే తాను ప్రాధాన్యత ఇస్తానని... ఆ విషయంలో తనకు ఎలాంటి అపరాధభావం లేదని అన్నారు. నటీమణులు కేవలం నిస్సహాయులుగా ఉండిపోనవసరం లేదని... పరిశ్రమలో తమకంటూ ఒక స్టాండ్ తీసుకోగలిగే శక్తి వారికి ఉంటుందని నిత్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కథానాయికల్లో ఒక కొత్త ఆలోచనను రేకెత్తిస్తున్నాయి.

## భార్యపై విరాట్ కోహ్లి మనసులోని ఐదు మాటలు!



అత్యంత ఆకర్షణీయమైన – ఆదర్శవంతమైన జంటలలో విరాట్ కోహ్లీ.. అనుష్క శర్మ జోడీ ఎప్పుడూ ముందుంటారు ఇద్దరి మధ్య ఉన్న బంధం.. ఒకరిపై ఒకరికి ఉన్న గౌరవం అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. మైదానంలో పరుగుల వరద పారించే కింగ్ కోహ్లీ నిజ జీవితంలో ఒక భర్తగా భార్య అనుష్కను ఎంతగానో గౌరవిస్తారు. విభిన్న సం దర్భాలలో అనుష్క గురించి విరాట్ పంచుకున్న ఐదు అద్భుతమైన విషయాలు తెలిస్తే? ప్రతి అమ్మాయి తన భాగస్వామి నుండి వినాలని కోరుకునేలా ఈ ఐదు కనిపిస్తాయి. మొదటిగా తన జీవితంలో – ఆలోచనా విధానంలో వచ్చిన సానుకూల మార్పులకు అనుష్కనే ప్రధాన కారణమని విరాట్ ఎప్పుడూ చెబుతుంటారు. అనుష్క తన జీవితంలోకి రాకముందు తాను చాలా దూకుడుగా.. ఒక రకమైన సంకుచిత ఆలోచనలతో ఉండేవాడినన్నారు. అనుష్క పరిచయంతోనే తనలో పరిణతి వచ్చిందని.. జీవితాన్ని వేరొక కోణంలో చూడటం నేర్చుకున్నానని తెలిపారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma